**తపస్వి-క్రీడా/సినిమా**

తెలుగు దినపత్రిక

ఆటలో ఉత్సాహం జీవితంలో స్ఫూర్తి

epaper.tmedia.net.in | tmedia.net.in

ఆట - ఆరోగ్యం - ఆనందం ... సినిమా - సంస్కృతి - స్ఫూర్తి

మంగళవారం 2026 సెప్టెంబర్ 15



# ఆసియా కప్ విజేతకు రూ. 21 కోట్ల ప్రైజ్ మనీ..

## ఒక్కపైసా అందుకోని భారత జట్టు..

- మహిళల టీ20 ఆసియా కప్ 2026 కోసం అధికారికంగా ఎలాంటి ప్రైజ్ మనీని ప్రకటించనపటికీ, గత సంవత్సరాల్లో ఛాంపియన్ జట్టు రూ. 21 కోట్ల వరకు (సుమారు $2.1 బిలియన్లు), రన్నరప్ జట్ల రూ. 10.5 కోట్ల వరకు (సుమారు $1.05 బిలియన్లు) అందుకున్నాయి.
- ఆసియా కప్ గెలిచినందకు వచ్చే ప్రైజ్ మనీని భారత్ స్వీకరించదు. దానికి బదులుగా, ఆ డబ్బును ఇతర క్రికెట్ బోర్డులకు విరాళంగా ఇస్తుంది. తద్వారా ఆయా దేశాల్లో క్రికెట్ అభివృద్ధి కోసం కృషి చేస్తోంది.
- మహిళల టీ20 ఆసియా కప్ 2026 ట్రోఫీని కూడా భారత జట్టు అందుకోలేదు. ఏసీసీకి అధిపతిగా, పీసీబీకి చైర్మన్‌గా, అన్నింటికంటే ముఖ్యంగా పాకిస్తాన్ ప్రభుత్వంలో మంత్రిగా పదవిలో ఉన్న మోసిన్ నఖ్వీ కారణంగానే భారత మహిళల జట్టు ఈ నిర్ణయం తీసుకుంది.
- గత ఏడాది పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం, భారత పురుషుల జట్టు మొదట మోసిన్ నఖ్వీకి ట్రోఫీని అందజేయకుండా ఆసియా కప్‌కు నిరసన తెలిపింది. ఇప్పుడు, భారత మహిళల క్రికెట్ జట్టు కూడా అదే చర్యను పునరావృతం చేసింది.




## యూఎస్ రిబాకినాదే




యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్న ఎలెనా రిబాకినా

సీజన్ నాలుగో గ్రాండ్‌స్లామ్ టోర్నీ యూఎస్ ఓపెన్‌లో మహిళల సింగిల్స్ టైటిల్‌ను కజకిస్థాన్ అమ్మాయి ఎలెనా రిబాకినా దక్కించుకుంది. భారత కాలమానం ప్రకారం ఆదివారం తెల్లవారుజామున అర్థర్ ఆషీ స్టేడియంలో జరిగిని ఫైనల్‌లో రిబాకినా.. 6-4, 5-7, 6-2తో డిఫెండింగ్ ఛాంపియన్ అరీనా సబలెంకా (బెలారస్)కు షాకిచ్చి ఈ ఏడాది రెండో గ్రాండ్‌స్లామ్‌ను గెలుచుకుంది. ప్రపంచ 1, 2వ ర్యాంకర్ల మధ్య మూడు సెట్ల పాటు 2 గంటల 21 నిమిషాల పాటు సాగిన ఉత్కంఠ పోరులో రిబాకినానే పైచేయి అయింది.

## అప్పుడు ఆటగాడిగా.. ఇప్పుడు ఐపీఎల్ కోచ్‌గా వెటరన్ పేసర్..!




ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో విదేశీ కోచ్‌లు చాలామందిని చూశాం. ఈ లీగ్‌లో ఆటగాడిగా అడుగుపెట్టి.. అనంతరం కోచ్‌గా వచ్చిన వాళ్లూ ఉన్నారు. ఈసారి శ్రీలంక వెటరన్ చమిందా వాస్ ఈ మెగా ఈవెంట్‌లో కోచ్‌గా అడుగుపెట్టనున్నాడు. ఒకప్పుడు పేస్ సంచలనమైన వాస్ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు బౌలింగ్ కోచ్‌గా సేవలందించనున్నాడు. ఐపీఎల్ 2027తో అతడు ఈ మెగా ఈవెంట్‌లో అరంగేట్రం చేయనున్నాడు. ఢిల్లీ ప్రధాన కోచ్ సౌరవ్ గంగూలీ, బ్యాటింగ్ కోచ్ యువరాజ్ సింగ్‌లతో కలిసి పని చేయనున్న అతడు యువ క్రికెటర్ల బౌలింగ్‌ను సానపెట్టనున్నాడు.

## భారత్ పర్యటనకు పాకిస్థాన్ హాకీ జట్టు..




అంతర్జాతీయ క్రికెట్‌లో అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్న భారత్, పాకిస్థాన్.. హాకీ విషయంలో మాత్రం కాస్త పట్టు సడలిస్తున్నాయి. త్వరలో జరగనున్న ఆసియాన్ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పాక్ పురుషుల బృందం ఇండియాకు రానుంది. భారత్ ఆతిథ్యమిస్తున్న ఈ టోర్నీలో పాక్ హాకీ జట్టు ఆడనుందనే విషయాన్ని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ సోమవారం అధికారికంగా వెల్లడించారు.

**క్రీడలు కలపాలి.. దేశాలను దగ్గర చేయాలి**